:: "సుందరకాండ పఠనం" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (19.04.2021)

**01.** పల్లవి : పూజలందరు జేసేదే పుష్పయాగము ।
ఆజి నర్జునుడు చేసినది పుష్పయాగము ॥ ॥ పూజలందరు ॥

**02.** చరణం : మొదల శ్రీసతి చేతి మోహన కమలమే ।
పొదల నీ కెపుడును పుష్పయాగము ।
గుదిగొన మిమ్మిద్దరి గూడించే మరువిరులు ।
పొదిగి పూజించిన పుష్పయాగము ॥ ॥ పూజలందరు ॥

**03.** చరణం : మాలాకారుడిచ్చిన మధురలో పూదండ ।
పోలింప నీకు నదె పుష్పయాగము ।
కేలితో నారదుడొసగిన పారిజాతము ।
భూలోకమున నీకు పుష్పయాగము ॥ ॥ పూజలందురు ॥

**04.** చరణం : తొరలి అలమేల్మంగ తురుమున విరులే నీకు ।
పొరసి నీ వురముపై పుష్పయాగము ।
సిరులతో మునులెల్ల శ్రీ వేంకటాద్రీశ నీకు ।
పొరి పొరి జేసేరు పుష్పయాగము ॥ ॥ పూజలందరు ॥

\- - -